

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# పుర పోరుకు కమలం తొలి అడుగు

## అందరికంటే ముందుగా బిజెపి మొదటి జాబితా విడుదల

**షాద్‌నగర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** షాద్‌నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల కంటే ముందు భారతీయ జనతా పార్టీ (బిజెపి) బీఫాంలను విడుదల చేసింది. సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు తొలి విడతగా 15 మంది అభ్యర్థులకు సంబంధించిన బిఫాంలను విడుదల చేసి స్థానిక నాయకులకు అందించారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ ఇంచార్జ్ డాక్టర్ ప్రకాష్ రెడ్డి, నేతలు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, దుష్యంత్ రెడ్డి, రంగయ్య గౌడ్, చెంది మహేందర్ రెడ్డి, డాక్టర్ టంగుటూరి విజయ్ కుమార్, దేపల్లి అశోక్ గౌడ్, కక్కునూరు వెంకటేష్ గుప్తా, మనోహర్ రెడ్డి తదితర నాయకులు స్థానిక అభ్యర్థులకు ఈ బీఫాంలను అందజేశారు.

**అభ్యర్థులు వీళ్లే..**

షాద్‌నగర్‌లో వార్డుల వారిగా బీఫాంలను అందుకున్న అభ్యర్థులలో 1వ వార్డు కాసోజి శివ, 2వ వార్డు గడియారం శ్యాంసుందర్, 3వ వార్డు పి. అంజనేయులు, 6వ వార్డు వెంకట్ నాయక్, 7వ వాడు భాస్కర్ పటేల్, 12 శ్రీహరి గౌడ్, 15 పులి రాజేశ్వరి, 16వ వార్డు పల్నాటి స్వప్న, 17వ వార్డు రేవతి దామోదర్ యాదవ్, 19వ వార్డు గజ్జల మహేశ్వరి, 21వ వార్డు క్యామ లక్ష్మీ ప్రసన్న, 23వ వార్డు పద్మ సాయి, 26వ వార్డు అశ్వినీ, 27వ వార్డు మంగ విజయ్‌లకు బీఫాంలు అందజేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



అభ్యర్థికి బీఫామ్ అందజేస్తున్న బిజెపి నాయకులు

# సమరమా.. సమైక్యమా?

షాద్‌నగర్ కాంగ్రెస్‌లో **టికెట్ వార్**

**ఎనిమిది వార్డులలో సమస్యాత్మక పరిస్థితులు**
**ఎవరికి వారే తగ్గేది లేదంటూ పంతం**





కాంగ్రెస్ ప్రముఖులు బుజ్జగింపు ప్రయత్నాలు చేస్తున్న భవనం ఇదే..

**నాయకత్వాన్ని వెంటాడుతున్న క్రాస్ ఓటింగ్ బెంగ**
**ముమ్మరంగా 'రాజీ'కీయం చేస్తున్న ప్రముఖులు**
**ముందుందిలే మంచి కాలం అంటూ హామీల వర్షం**
**మాట వినకపోతే వేటుకూ సమాయత్తం**

**ఒకవైపు పురపాలకుల అదృష్టాన్ని పరీక్షించుకోవటానికి ముహూర్తం ముంచుకొస్తుండగా.. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీకి రెబల్స్ బెంగ పట్టుకుంది. ఇప్పటికే నామినేషన్ల ఘట్టం ముగియగా..ఈనెల 3వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణకూ తెరపడబోతోంది. ఈ నెల 11న పోలింగ్ జరగబోతున్న నేపథ్యంలో ఖరారైన అభ్యర్థులు ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టారు. గత మున్సిపల్ ఎన్నికలలో అత్యధికంగా మెజార్టీ సాధించిన బిఆర్ఎస్ ఈసారి కూడా తన పట్టుకోసం పాకులాడుతుండగా.. కాంగ్రెస్ ప్రతిష్టను కాపాడుకోవటానికి పావులుకదుపుతోంది.**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉండటం.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే శంకర్ నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు పరుగుపెడుతుండటం వంటి కారణాలతో.. మున్సిపల్ బరికి ఆ పార్టీ నుంచి వార్డుల వారీగా ఆశావహులు మునుపెన్ననడూ లేని విధంగా ఆశావహులు క్యూకట్టారు. వీరిలో టికెట్లు దక్కని వారంతా అధిష్టానంపై అసమ్మతి రాగాన్ని ఆలపిస్తున్నారు. ఆగ్రహావేశాలతో ఉన్న ఆశావహులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తే..ఓట్లు చీలిపోయి విజయావకాశాలకు గండి పడుతుందన్న భయం కాంగ్రెస్ ప్రముఖులను వెంటాడుతోంది.

**గుట్టుగా సెటిల్‌మెంట్ ప్రయత్నాలు..**

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పంతం పట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సారథ్యంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి తదితర నేతలు రంగంలోకి దిగారు. పరిస్థితిని చక్కదిద్దటానికి శరవేగంగా ప్రయత్నాలు చేస్తున్నారు. బీఫాం పంపకాలపై ఎడతెరిపి లేకుండా చర్చలు జరుపుతున్నారు. తిరుగుబావుటా ఎగురవేసే ప్రమాదమున్న స్థానిక నేతలను రహస్య ప్రదేశాలకు పిలిపించుకుని ఏదోవిధంగా సెటిల్ చేయటానికి శతవిధాల ప్రయత్నం చేస్తున్నారు.

**'కీలక' హామీల వర్షం**

భవిష్యత్తులో మంచి అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ అగ్ర నాయకులు హామీ ఇస్తున్నారు. అధికార పార్టీ నేతలు మార్కెట్ కమిటీ చైర్మన్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్ పదవులు, కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం ఇస్తామని నచ్చజెబుతున్నారు. పార్టీలో జిల్లా, రాష్ట్ర స్థాయి పార్టీ కమిటీల్లో కీలక బాధ్యతలు అప్పగిస్తామని హామీ ఇస్తున్నారు.

**దారికి రాకపోతే..**

కాంగ్రెస్‌లో స్థానిక నాయకులతో సమస్య సర్దుమణగకపోతే, జిల్లా మంత్రులు, రాష్ట్రస్థాయి ముఖ్య నేతల రంగంలోకి దించేందుకు కూడా వెనకాడని పరిస్థితి కనిపిస్తోంది. అసమ్మతి నేతలను నేరుగా పిలిపించుకుని మాట్లాడుతూ.. వారి కష్టాన్ని పార్టీ గుర్తిస్తుందని భరోసా ఇస్తున్నారు. క్రమశిక్షణ తప్పితే భవిష్యత్తు ఉండదని సూచిస్తున్నారు. బుజ్జగింపులకు లొంగకుండా మొండిగా వ్యవహరిస్తు నామినేషన్ వెనక్కి తీసుకోకపోతే పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామని.. అవసరమైతే బహిష్కరిస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. స్వయంగా పెద్ద నేతలు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కాశీనాథ్ రెడ్డి, విశాల, శివశంకర్ గౌడ్ లాంటి నేతలు రంగంలోకి దిగడంతో ఎక్కువ మంది అసమ్మతి నాయకులు విత్ డ్రాకు సిద్ధపడుతున్నారు. కొన్నిచోట్ల మాత్రం పోటీలోనే ఉంటామని ఖరాఖండిగా తేల్చిచెబుతున్నారు.

**వారి విజయ సోపానాలివీ..**
**అందుకే ఎంపిక చేశాం**

టికెట్ ఎందుకు ఇవ్వలేదో కూడా వివరించి చెబుతున్నారు. అభ్యర్థుల విజయావకాశాలపై చేసిన సర్వే నివేదికలనే ప్రమాణంగా తీసుకోవాల్సి వచ్చిందని.. ఫలానా వ్యక్తికి ఫలానా కారణంగా ఉన్న సానుకూలత పార్టీకి ప్లస్ అవుతుందని అభ్యర్థుల ఎంపికపై ఉదాహరణలతో సహా అసమ్మతి నేతలకు వివరిస్తున్నారు. కులం, లోకల్ సమీకరణాల వల్ల టిక్కెట్ కేటాయింపు మార్చాల్సి వచ్చిందని నచ్చజెబుతున్నారు.

**ఇప్పటికే చేసిన ఖర్చునూ భర్తీ చేస్తాం**

కొంతమంది అభ్యర్థులు ఇప్పటికే ప్రచారం కోసం, నామినేషన్ కోసం కొంత ఖర్చు చేస్తే ఆ మొత్తాన్ని పార్టీ మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

# ఇంటర్ టెన్షన్ వద్దు

**పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశాం**
**ప్రశ్నాపత్రాల భద్రతకు 31 స్టోరేజ్ పాయింట్లు**
**పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్**
**విద్యార్థుల కోసం ఆర్‌టిసి సర్వీసులు**
**కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త:** ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు బాధ్యతతో పని చేయాలన్నారు.

జిల్లాలో మొత్తం 200 పరీక్షా కేంద్రాల ద్వారా 84,301 మంది ప్రథమ సంవత్సరం, 70,171 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ప్రశ్నపత్రాల భద్రత కోసం 31 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పరీక్షా సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా బస్సులు నడపాలని ఆదేశించారు.

ప్రతి పరీక్షా కేంద్రంలో ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులతో మెడికల్ పాయింట్లు ఏర్పాటు చేసి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖను ఆదేశించారు. అలాగే అవసరమైన ఫర్నిచర్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో మిగతా 2లో

**ఆ ఇద్దరు చిన్నారులను**

# చెరువు మింగేసింది

**ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు మృత్యువాత**
**కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు-కెసి తండాలో విషాదం**

**మహేశ్వరం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** ఇద్దరు చిన్నారులు సరదాగా ఆడుకుంటు వెళ్లి గ్రామ సమీపంలోని చెరువులో పడి మృతి చెందిన సంఘటన మహేశ్వరం పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మహేశ్వరం సీఐ హెచ్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కేసీ తండాకు చెందిన జటావత్ రమేష్ కుమారుడు మహేంద్రం (6), జటావత్ శంకర్ కుమారుడు శ్రీకాంత్ (8) తండాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్నారు. ఆదివారం పాఠశాలకు సెలవుదినం కావడం తో ఇద్దరు కలిసి ఆడుకుంటూ గ్రామ సమీపంలోని చెరువు వద్దకు వెళ్లారు. చెరువు పక్కన ఉన్న బండ రాయిపైకి వెళ్లగానే జారిపడి ఇద్దరు పిల్లలు చెరువులో పడిపోయారు. దీంతో సాయంత్ర చిన్నారులు కనిపించకపోవడంతో ఆందోళనకు గురైన చిన్నారుల తల్లిదండ్రులు మహేశ్వరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అనుమానంతో చెరువు వద్ద పరిస్థితిని పరిశీలించి అగ్నిమాపక, రెస్క్యూ టీం, గజ ఈతగాళ్ల సహాయంతో మిగతా 2లో



విగతజీవులైన చిన్నారులు

# రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకుల మృతి

**ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన క్రేన్**

**వికారాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి చెందిన సంఘటన వికారాబాద్ మున్సిపల్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ధారూరు మండలం కొండాపూర్ కలాన్ గ్రామానికి చెందిన చాకలి లాలయ్య (35), అతని కుమార్డు రిథిక్(6) టీఎస్ 34 6577 నెంబరు గల మోటారు సైకిల్ పై, మృతుడు లాలయ్య భార్య మేఘన, కుమార్తె రిషిక మరో ద్విచక్ర వాహనం(స్కూటీ) టీఎస్ 34జె 5735 నెంబరు గల వాహనంపై కొండాపూర్ కలాన్ గ్రామం నుంచి వికారాబాద్‌కు సోమవారం ఉదయం 7.40 గంటల ప్రాంతంలో బయల్దేరారు. వీరు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వరాలయం సమీపంలోకి చేరుకోగానే వికారాబాద్ వైపు నుంచి తాండూరు వైపు వెళ్తున్న క్రెయిన్ వాహనం లోడ్‌తో ఉన్న హెచ్‌ఆర్ 38 వై 0333 నెంబరు గల లారీ అతి వేగంగా వచ్చి ఈ రెండు ద్వి చక్ర వాహనాలను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బాలుడు రిథిక్(6) అక్కడి కక్కడే మృతి చెందగా, లాలయ్యకు తీవ్ర గాయాలు కాగా, భార్య మేఘన, కుమార్తెలకు స్వల్ప మిగతా 2లో



**ఏళ్ల తరబడిగా పనిచేస్తున్నా..**

# వేతనాలు పెంచరేం?

**- హెచ్‌బిఎల్ కార్మికుల ధర్నా**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** హెచ్‌బిఎల్ కంపెనీలో ఏళ్లతరబడిగా పని చేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచటం లేదని, యాజమాన్యం వెంటనే స్పందించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ఆందోళనకు దిగి ధర్నా చేపట్టారు. సోమవారం శామీంపేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్-అలియాబాద్ పరిధిల్లో ఉన్న హెచ్‌బిఎల్ కంపెనీ వద్ద కార్మికులు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. యాజమాన్యం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. అయితే హెచ్‌బిఎల్ కంపెనీ యాజమాన్యం వారు ధ్వంధ వైఖరిని అవలంబిస్తున్నట్లు వారు విమర్శించారు. కంపెనీ అడ్మినిస్ట్రేషన్ వారికి ప్రతి ఏటా రెండు సార్లు ఇంక్రిమెంట్లు వేస్తున్నారని, అదే కార్మికులకు మాత్రం ఏళ్లు గడుస్తున్నా ఇంక్రిమెంట్లు లేవని, వేతనాలు పెంచటం లేదని ఇదేమి న్యాయమని అన్నారు. పండుగలకు బోనస్ లాంటివి కూడ లేవని అన్నారు. వెంటనే కార్మికులకు న్యాయం చేయాలని, కార్మికులతో యాజమాన్యం చర్చలు జరపాలని కార్మికులు డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. హెచ్‌బిఎల్ కార్మికులు ఆందోళన చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హెచ్‌బిఎల్ కంపెనీని సందర్శించి ధర్నా చేస్తున్న కార్మికులకు మద్దతు పలికి యాజమాన్యంతో మాట్లాడుతామని, యాజమాన్యం దిగిరావాలని కార్మికులతో చర్చలు జరిపి న్యాయమైన సమస్యను పరిష్కరించాలని అన్నారు. కార్మికులకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. ఆయనతో పాటు లాల్‌గడిమలక్‌పేట్ మాజీ సర్పంచ సి.శ్రీనివాస్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్. మోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు ఎం.లాలయ్య, వంగ వెంకట్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కార్మికులు

**కార్మికులకు అండగా ఉంటాం**

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ మిగతా 2లో

# నేటితో ఉత్కంఠకు తెర

**మున్సిపల్ అభ్యర్థుల తుది జాబితా రెడీ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో ఉన్న అలియాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాల్టీల ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ (విత్‌డ్రా) చేసుకోవటానికి మంగళవారం మధ్యాహ్నం 3గంటల వరకు చివరి అవకాశం ఉంది. ఆ తరువాత ఎన్నికల బరిలో ఉన్న వారికి పార్టీల అభ్యర్థులకు ఆయా పార్టీల గుర్తులు, ఇతరులకు ఇండిపెండెంట్ గుర్తులు కేటాయించనున్నారు. కొన్ని మున్సిపాల్టీల్లోని కొన్ని వార్డుల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు ఎక్కువ మంది నామినేషన్లు వేయటంతో ఆయా పార్టీల్లో రెబల్స్‌గా బావిస్తున్న వారికి బుజ్జగింపులు, తాయిలాలు కొనసాగుతున్నట్లు ఆయా పార్టీల నాయకుల నుంచి విశ్వసనీయ సమాచారం. అయితే బిఆర్ఎస్ పార్టీ వారు ముందుగా ఎక్కువ వార్డుల్లో అభ్యర్థులను రంగంలోకి దింపటం, కొన్ని చోట్ల కొందరిని మారుస్తూ సిద్ధం చేయటం, మరి కొందరిని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి అవకాశం ఇవ్వటం, మరి కొన్ని వార్డుల్లో రెబల్స్‌గా ఉన్న వారిని బుజ్జగించటం వంటివి జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆలస్యంగా నిర్ణయించటంతో పలు వార్డుల్లోనూ రెబల్స్ అభ్యర్థుల సమస్య కొనసాగుతూ వస్తుండటంతో పార్టీ అధిష్టానం మిగతా 2లో

## 12 మంది నామినేషన్ల ఉప సంహరణ

**మేడ్చల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సోమవారం 12 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. అందులో ఒకరు బీజేపీ, ముగ్గురు కాంగ్రెస్, ఏడు మంది బీఆర్ఎస్, ఇంటిపెండెంట్ నుండి ఒకరు విత్ డ్రా చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. వార్డుల వారిగా చూస్తే రెండో వార్డులో ఒకరు కాంగ్రెస్, ఇద్దరు బీఆర్ఎస్, నాలుగో వార్డులో ఇద్దరు కాంగ్రెస్, 7 వ వార్డులో ఒకరు బీఆర్ఎస్, 8వ వార్డులో ఇద్దరు బీఆర్ఎస్, ఒకరు ఇండిపెండెంట్, 9వ వార్డులో ఇద్దరు బీఆర్ఎస్, 22వ వార్డులో ఒకరు బీజేపీ అభ్యర్థి నామినేషన్ల ఉపసంహరణ చేసుకున్నారు.

# తాగునీరు, కరెంట్ కూడా ఇవ్వడంలేదు

## ఎన్నికల ప్రచారంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పాలనలో నెలకొన్న కష్టాలతో విసిగిపోయిన ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తున్నారని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీలోని మైసిరెడ్డి పల్లి, డబిల్‌పూర్ గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు తాగు నీరు, కరంట్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. మాట ఇచ్చి తప్పిన కాంగ్రెస్‌కు ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, .మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్,నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, రఘుపతిరెడ్డి, నిషిత, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్‌లో చేరికలు**

ఎల్లంపేట మున్సిపాలిటీలోని శ్రీరంగవరం గ్రామానికి చెందిన యువ నాయకులు ఎమ్మెల్యే సమక్ష్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేశారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మెట్టు దిగండి బెట్టుపోకండి

**అన్ని పార్టీలకూ రెబెల్స్ సెగ**
**ముఖాముఖీ సిట్టింగ్‌కు నేతల ప్రయత్నాలు**
**పార్టీ కోసం ఇప్పుడు తగ్గితే .. భవిష్యత్ బాగుంటుందని హామీలు**
**రాజీ దారిలో కొంతమంది..**
**ససేమిరా అనేవారు మరికొంతమంది**
**నేటితో ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ**

**ఆమనగల్లు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. పలు వార్డులలో పార్టీ ఆదేశించిన అభ్యర్థులతో పాటు, రెబల్స్‌లు కూడా నామినేషన్లు వేసి జోరుగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. దీంతో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. అయితే రెబల్స్‌గా నామినేషన్ వేసిన అభ్యర్థులను పార్టీ అధినేతలు బుజ్జగిస్తున్నారు. టికెట్టు వస్తుందని ఆశపడి భంగ పడ్డ నేతలు పలు వార్డులలో అధినేతలను ధిక్కరించి నామినేషన్ వేసి సవాలు విసిరారు. రెబల్స్ తీరు పార్టీ అభ్యర్థుల గెలుపుపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉండడంతో ప్రధాన రాజకీయ పార్టీలు దానిని సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ ఇంఛార్జీలు బుజ్జగింపులకు రంగంలోకి దిగారు. రెబల్స్ బెడద పెద్దగా లేకున్నా ఉన్న వార్డులలో ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉండడంతో వారిని పోటీ నుండి ఉపసంహరించుకునేలా ప్రయత్నాలు ప్రారంభించారు. సంప్రదింపులకు రావాలని మిగతా 2లో





**నందిగామ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** నందిగామలో లక్ష్మీ ... మై జ్యువలరీ వెంచర్ ప్లాట్ల లొల్లి పోలీస్ స్టేషన్ దాక వెళ్ళింది. వెంచర్ యజమానికి ప్లాట్లు కొన్న బాధితులకు మధ్య తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలి వానలా మారింది. తమ ప్లాట్ల ముందు వెంచర్ యజమాని సిమెంట్ పలకలు వేయడంతో ప్లాట్లు కొన్న బాధితులు తమకు అన్యాయం జరుగుతుందని జెసిబి సహాయంతో వాటిని తొలగించారు. నందిగామ శివార్లో ఉన్న సర్వేనెంబర్ 1897 / ఈఈఇ, నుండి 1902/ఈఈ తదితర సర్వే

# నందిగామలో ప్లాట్ల లొల్లి

**జెసిబితో సిమెంట్ పలకలు ధ్వంసం చేసిన బాధితులు**
**పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన ఇరువర్గాలు**

నెంబర్లలో శ్రీధర్ బాబు, బాబురావు, సచిన్, జగన్మోహన్ రెడ్డి తో పాటు సుమారు 28 మంది జాతీయ రహదారి కానుకొని కమర్షియల్ ప్లాట్లు కొన్నారు. రికార్డుల్లో తారుమారు చేసి రోడ్డును కాజేయాలని చూస్తున్నారని ప్లాట్ల బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాట్లు విక్రయించే ముందు పాత జాతీయ రహదారికి అనుకొని ఉన్న రోడ్డును చూపించారని, తీరా ఇప్పుడు రికార్డులను మార్చి మాట మార్చారని విచారం వ్యక్తం చేశారు. గతంలో మాకు ఇచ్చిన ప్లాట్ల ముందు ఫ్రీ కాస్ట్ వేశారని, అప్పట్లో దానిని తొలగించి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశామన్నారు. పాత విధానమే పునరావృతం కావడంతో పలకలు తొలగించామన్నారు. సంఘటనతో ఈ ప్రాంతంలో స్వల్ప ఉద్రిక్త పరిస్థితి నెలకొని ఇరు వర్గీయులు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు.

## మెట్టు దిగండి.. బెట్టు పోకండి

(మొదటి పేజీ తరువాయి)

ఆహ్వానిస్తున్నారు. కొంత మంది బెట్టుపోతుండగా.. మరికొంతమంది తగ్గేదేలే అంటూ భీష్మించుకుని కూర్చుంటున్నారు. ఈ పరిణామాలతో అగ్ర నాయకత్వం అసహనానికి గురి అవుతోందని తెలుస్తోంది. రెబల్స్ బెడద అధికార కాంగ్రెస్‌తోపాటు బిబిజె, బిఆర్‌ఎస్‌లోనూ కనిపిస్తోంది. ఇప్పటికే ఆయా పార్టీల తిరుగుబాటుదారులను పిలిపించుకుని సర్ది చెప్పి దారికి తెచ్చినట్లు సమాచారం. అధినేతల హామీలతో రెబల్స్ ఒకింత చల్లబడినట్లు ప్రచారం జరుగుతోంది. 4వ వార్డు నుండి కాంగ్రెస్ తరఫున దుడ్డు కృష్ణ, ఖాదర్‌ఖాద్రి, 5వ వార్డులో బిఆర్ఎస్ తరఫున లండం యాదయ్య, జంతుక కిరణ్, పాపిశెట్టి రాము, కాంగ్రెస్ తరఫున పులికంటి మైసయ్య, ఒగ్గు మహేశ్, వస్పుల మల్లేశ్, బిజెపి తరఫున జంతుక జానయ్య, సుందూరి చంద్రశేఖర్, 9వ వార్డు నుండి బిఆర్ఎస్ తరఫున మహ్మద్ అహ్మద్, సయ్యద్ ఖలీల్, 10వ వార్డు నుండి బిజేపి తరఫున బన్నె లక్ష్మమ్మ, కూర విజయశ్రీ, 14వ వార్డులో బిఆర్ఎస్ తరఫున వస్పుల సాయిలు, వస్పుల సుగుణ, 15వ వార్డులో బిజెపి నుండి కండె సీతమ్మలింగయ్య, చెక్కాల శోభ లక్ష్మణ్, సుందూరి ఝాన్సి చంద్రశేఖర్ నామినేషన్ దాఖలు చేశారు. బుజ్జగింపుల వ్యవహారం ఇంకా పూర్తిగా కొలిక్కిరాలేదు. నామినేషన్ల ఉపసంహరణకు మంగళవారంతో గడువు ముగియనుంది. తప్పుకునేదెవరు? బరిలో ఉండేదెవరు? అనే దానిపై స్థానికంగా ఉత్కంఠ నెలకొంది.

## 'ఇంటర్' టెన్షన్ వద్దు

(మొదటి పేజీ తరువాయి)

అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. జవాబు పత్రాల స్వీకరణను పోస్టల్ శాఖ సమర్థవంతంగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, ఫ్యాన్లు, టాయిలెట్లు వంటి మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌ను నియమించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకయ్య నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, పోలీస్, పోస్టల్, ఆర్టీసీ, విద్యుత్, వైద్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు మింగేసింది


చిన్నారుల కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న సబితా ఇంద్రారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

చెరువులో చిన్నారుల ఆచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం తెల్లవారు జామున ఇద్దరు చిన్నారుల మృత దేహాలు చెరువులో లభ్యమయ్యాయి. కేసు నమోదు చేసుకొని చిన్నారుల మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ముక్కుపచ్చలారని ఇద్దరు చిన్నా రులు మృతి చెందడంతో ఆ రెండు కుటుంబాల్లో విషాద చాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబసభ్యులను వివిధ పార్టీల నాయకులు పరామర్శించి ఓదార్చారు.

## రోడ్డు ప్రమాదంలో

(మొదటి పేజీ తరువాయి)

గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన లాలయ్యను చికిత్స నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ లాలయ్య ఉదయం 10.37 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వికారాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, సంఘటనకు గల కారణాలను ఆరా తీశారు.

## వేతనాలు పెంచరేం?

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులకు అండగా ఉంటామని, యాజమాన్యం దిగి వచ్చి వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు తుంకి రమేశ్, కె.కృష్ణారెడ్డి, ముద్దం సుధాకర్‌రెడ్డి, మరి కొందరు నాయకులు, బిజెపి నాయకులు, పలు పార్టీల వారు కార్మికులకు మద్దతు పలికారు. కార్మికులకు అన్ని పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. ఈ ధర్నా ఆందోళన కార్యక్రమంలో హెచ్‌బిఎల్ కంపెనీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేటితో ఉత్కంఠకు తెర

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు రంగంలోకి దిగి భరోసాలు కల్పిస్తూ విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలోనే కొన్ని వార్డుల్లోనే రెబల్స్ బెడద ఉండటంతో ఆయా పార్టీల వారు అభ్యర్థులను ఫైనల్ చేస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు బిఫాంలు అందిన వారు నామినేషన్ల సెంటర్‌కు వెళ్లి మంగళవారం మధ్యాహ్నం 3గంటలలోపు రిటర్నింగ్ అధికారికి అందజేయనున్నారు. ఇక ఆ తరువాత పార్టీల అభ్యర్థులకు పార్టీల గుర్తులు, ఇతరులకు ఇండిపెండెంట్ గుర్తును అందజేయనున్నారు. ఎక్కువగా ఈ విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ వారు ఛాలంజ్‌గా తీసుకుని గెలిచే అభ్యర్థులకు పార్టీ టికెట్లు కేటాయించి బిఫారంలు అందజేయటానికి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. బి,ఫాం అందని వారికి ఇతర పదవులు, ఇతరత్రా భరోసాలు ఇస్తూ బుజ్జగింపులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఇక మంగళవారం సాయంత్రం నుంచి అభ్యర్థులు ప్రచారం నిర్వహించటానికి రంగంలోకి దిగనున్నారు. ఇప్పటికే కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రచారంలోకి దిగాయి. మిగతా పార్టీలు, ఇతరులు కూడ గుర్తులు వచ్చాక పార్టీల ప్రచారం చేసుకోనున్నారు.

## ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహిళా క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

**చిక్కడపల్లి ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త ) :** అడిక్‌మెట్ డివిజన్ పరిధిలోని శోభ ఠాకూర్ బతుకమ్మ చౌక్ మరియు లలిత నగర్ కమిటీ హాల్ వద్ద మాధవి ఆధ్వర్యంలో మహిళలకు మ్యూజికల్ చైర్స్ పోటీల విజేతలకు డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పాశం సాయికృష్ణ యాదవ్ సోమవారం బహుమతులు అందించారు. దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు జరుగుతున్న ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం లో భాగంగా, సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ నేతృత్వంలో క్రీడా పోటీలలో ఉత్సాహంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలతో పాటు పాల్గొన్న మహిళలందరికీ ఆయన ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు.

# శివమాల ధరించిన వ్యక్తి అదృశ్యమై శవమై లభ్యం


ధారూరు స్టేషన్-దోర్నాల్ వంతెన వద్ద శవమై కనిపించిన సుభాష్


శవాన్ని తరలిస్తున్న పోలీసులు


సుభాషన్ ఫైల్ ఫోటో

**ధారూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని మైలారం కొత్త తండాకు చెందిన సుభాష్ (31) అనే వ్యక్తి మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వారం రోజుల క్రితం శివమాల ధరించిన సుభాష్, చింతకుంట గ్రామంలోని శివాలయంలో ఉంటున్నాడు. జనవరి 31వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో తనకు ఛాతీ నొప్పిగా ఉందని సుభాష్ తన తండ్రి బాబ్యానాయక్‌కు ఫోన్ చేసి చెప్పాడు. వెంటనే తండ్రి అక్కడికి చేరుకుని కుమారుడితో మాట్లాడి, మరుసటి రోజు ఆసుపత్రికి వెళ్దామని నచ్చజెప్పి తిరిగి ఇంటికి వెళ్లాడు. అయితే, అదే రాత్రి సుభాష్ శివాలయంలో కనిపించడం లేదని కుమార్ అనే వ్యక్తి నుండి సమాచారం అందడంతో తండ్రి బాబ్య నాయక్ వెంటనే చింతకుంటకు చేరుకుని గ్రామపరిసరాల్లో గాలించినా కుమారుడి ఆచూకీ లభించలేదు. దీంతో ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ధారూర్ స్టేషన్ – దోర్నాల గ్రామాల మధ్య ఉన్న వంతెన వద్ద సుభాష్ మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న ధారూర్ ఎస్ఐ సున్నం రాఘవేందర్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. రాయిపై నుంచి కాలు జారి కింద పడటం వల్లే మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అ నుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి బాబ్య నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మృతి చెందిన సుభాష్‌కు ఎనిమిది నెలల కొడుకు ఉన్నాడు.

# సాంస్కృతిక, విజ్ఞానం..సామాజిక అవగాహనకు యాత్ర

-ట్రావెల్ విత్ సాయిరథన్ విజ్ఞానయాత్ర ప్రారంభం
-యువతకు ఉచిత ప్రయాణం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** యువతలో సామాజిక, విజ్ఞాన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఉచిత యాత్ర చేపట్టినట్లు డాక్టర్ మదిరాజ్ సాయిరతన్ తెలిపారు. జిహెచ్ఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ శివారెడ్డిగూడలో సోమవారం ఆయన 'ట్రావెల్ విత్ సాయిరతన్' విద్యా, విజ్ఞాన, సాంస్కృతిక యాత్రను ప్రారంభించారు. దండ్లగడ్డ శ్రీప్రసన్నవీరాంజనేయ మల్లిఖార్జునస్వామి దేవాలయంలో సాయిరతన్ టీం సభ్యులతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రత్యేక వాహన యాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ కొంతం నర్సింహ్మారెడ్డి సభ్యులు సాయిరతన్‌కు స్వాగతం పలికి పూజ తర్వాత శాలువాతో సన్మానించారు. అర్చకులు వాహన పూజ చేసి సాయిరతన్ టీం సభ్యులకు ఆశీర్వచనం అందజేశారు. ట్రావెల్ విత్ సాయిరతన్ పేరుతో ఆయన యువతకు సాంస్కృతిక, సామాజిక అవగాహన కోసం వారం రోజుల ప్రత్యేక యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సాయిరతన్ తన జీవిత అనుభవాలను యాత్రలో పాల్గొనే సభ్యులతో పంచుకోవడానికి గ్రామీణ, పట్టణ యువతను ఎంపిక చేసుకొని వారికి ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు. రైతులు, పట్టభద్రులు, సోషల్ మీడియా ప్రభావశీలులు వంటి విభిన్న నేపథ్యాలతో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల


శివారెడ్డిగూడలో ఆంజనేయస్వామికి పూజలు చేసిన సాయిరతన్ బృందం


ఆలయ కమిటీ నర్సింహ్మారెడ్డిని సన్మానించి యాత్రను ప్రారంభిస్తున్న సాయిరతన్

నుంచి పది మందిని ఎంపిక చేసి మారుమూల ప్రాంతాల నుంచి కొత్త రాష్ట్రాలను అన్వేషించి సామాజిక అంశాలపై అధ్యయనం చేసే ఉత్తమ అవకాశం కల్పించినట్లు తెలిపారు. వరంగల్ జిల్లా పాపయ్యపేట్‌కు చెందిన విద్యార్థి పెరుక వంశీ, వరంగల్‌కు చెందిన ఇన్‌స్టా ఇన్ఫ్లూయెన్సర్ నటుడు లక్కీ, హైదరాబాద్‌కు చెందిన ఇన్‌స్టా ఇన్ఫ్లూయెన్సర్ సాయికృష్ణ సందీప్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కమలాపూర్‌కు చెందిన రైతు అనిల్, భూపాలపల్లి జిల్లా ములుగుకు చెందిన రైతు అమ్మ రాజు, కరీంనగర్‌కు చెందిన ఇన్ఫ్లూయెన్సర్ రోహన్, హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి సాయిరాం, కరీంనగర్ మంచిర్యాల్‌కు చెందిన విద్యార్థి సాయి జక్కుల, హైదరాబాద్‌కు చెందిన మరో విద్యార్థి సుశీల్‌లు యాత్రలో పాల్గొంటున్నారు. ఘట్‌కేసర్ శివారెడ్డిగూడ నుంచి మొదలైన యాత్ర చెన్నె, ఊటీ, పుదుచ్చేరి, తిరువణ్ణామలై, బెంగుళూరు తదితర నగరాలకు వెళ్తుంది.

ఆయా ప్రాంతాల్లో సాయిరతన్ బృందం ప్రముఖ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వైద్యులు, రైతులను కలుసుకొని పలు అంశాలపై సంభాషిస్తారని, సాంస్కృతి మార్పిడి, సామాజిక అవగాహన, విజ్ఞాన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా యువతలో భయం తొలగిపోయి సామాజికంగా ముందుకు వెళ్తూ వివిధ రంగాల్లో రాణిస్తారని పేర్కొన్నారు. సాయిరతన్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా, సామాజిక యాత్రకు ఘట్‌కేసర్ నాయకులు వీడ్కోలు పలికారు. పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్, నామాల అంజనేయులుగౌడ్, బద్దం కృష్ణారెడ్డి, గడీల ప్రభాకర్‌రెడ్డి, పోలగోని సాయినాథ్‌గౌడ్, బోనకూర్తి రమేశ్, టి.గణేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమరమా..సమైక్యమా?

(మొదటి పేజీ తరువాయి)

భరిస్తుందని, అధికారిక అభ్యర్థి నుంచి సహకారం అందేలా చూస్తామని హామీలు గుపిస్తున్నారు.

**సర్వే నివేదికపైనా పార్టీలో చర్చ**

మరోవైపు సర్వే నివేదికలపైనా కూడా పార్టీ కార్యకర్తల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో బలాబలాల పరిస్థితికి భిన్నంగా నివేదికలు ఉండటం.. ఆ ప్రకారం అభ్యర్థుల ఎంపిక జరగటం ఏమిటని కొన్ని వర్గాల క్యాడర్‌లో చర్చ జరుగుతోంది.

**ఈ వార్డులే పార్టీకి సమస్యాత్మకమా?**

కొన్ని వార్డులో హోరాహోరీ పోరు చోటుచేసుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఒకటో వార్డులో మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఎంఐఎంతో జతకట్టిన కాంగ్రెస్ ఆ సీటును వారికి కేటాయించింది. 2వ వార్డులో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే చెన్నయ్య, బచ్చలి నరేష్ మధ్య పోటీ నెలకొంది. ఇద్దరిలో బీఫామ్ గురించి గొడవ జరుగుతోంది. బిఫాం ఎవరికి దక్కకపోయినా అక్కడ ఇద్దరి మధ్య సమరం తప్పదు. అదేవిధంగా 5వ వార్డులో సింగపాగ శిరీష, జ్యోతిరాణిల మధ్య టికెట్ కోసం కొట్లాట నడుస్తోంది. 6వ వార్డులో రాజు నాయక్, కిరణ్ మధ్య కూడా ఇదే పరిస్థితి. సర్వే నివేదిక ప్రకారం రాజు నాయక్‌కు కొంత అనుకూలంగా ఉండగా.. కిరణ్ వైపు మొగ్గు ఉంటుందని బయట టాక్. 8వ వార్డులో జయప్రకాష్ గౌడ్, వర్షల మధ్య, 11వ వార్డులో బీరప్ప, గంగాధర్ మధ్య, 12వ వార్డులో దిలీప్, మహేష్, ఊర్మిళా బాయిల మధ్య, 15వ వార్డులో వీరమోని అర్చన, మహమ్మద్ సలీం, సాదిక్, బుట్ట చంద్రయ్య మధ్య బిఫామ్ కోసం పోటీ నెలకొంది. సర్వే రిపోర్టులనప్రకారం స్థానిక నాయకుడు మణికంఠ వైపు అనుకూలంగా ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి లేదని అంటున్నారు. 17వ వార్డులో మహమ్మద్ సర్వర్ పాషా సతీమణి నాజియా బేగం, ఫర్హీన్ జైబా పోటీలో ఉన్నారు. 18వ వార్డులో సంతోషి బాయి, మేకల మంగమ్మ, పల్లవి ఉండగా అన్ని సర్వేలు సంతోషి బాయ్ వైపే చూపిస్తున్నాయి.

**టికెట్ ఇవ్వకపోతే ఆత్మహత్యే: మున్నా**

19వ వార్డులో ఆఫ్రీన్ బేగం, విజయలక్ష్మి మ్మల మధ్య, 21వ వార్డులో నాగమణి జానంపేటకు మంజువాని, రాజమోని లక్ష్మమ్మ మధ్య, 22వ వార్డులో పుష్పమ్మ, శోభ, మమతల మధ్య, 24వ వార్డులో అగ్గనూరు విశాల, లెంకపోతుల రాధిక పోటీలో ఉన్నారు.

అయితే మున్నా టికెట్ తన కుటుంబానికి దక్కకపోతే ఆత్మహత్య చేసుకుంటానని అల్టిమేట్ పార్టీకి జారీ చేశారు. 26వ వార్డులో సంతోష్, పానుగంటి రమేష్ మధ్య పోటీ నెలకొంది. 27వ వార్డులో మురళీమోహన్ అప్పి, మంగ మధుల మధ్య టికెట్ పోటీ ఉండగా సర్వేలు ఇతరత్రా అంశాలను పరిగణలోకి తీసుకుంటే మురళీమోహన్ అప్పికే గెలుపు అవకాశాలు ఉన్నాయనీ పార్టీ భావిస్తోంది. 28వ వార్డులో కాటం భాగ్యలక్ష్మి మ్మ గౌడ్, నగ్మాల మధ్య పోటీ ఉంది. ఇక్కడ భాగ్యలక్ష్మి మ్మ గౌడ్‌కు టికెట్ ఫైనల్ అయినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.




## సీతారామస్వామి దేవాలయంలో మహాకుంభాభిషేక మహోత్సవాలు

వివరాలు వెల్లడిస్తున్న కెవివి రాఘవాచార్యులు, చందుశర్మ

**- ఈ నెల 8 నుంచి 12 వరకు ఉత్సవాలు**

**జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్‌లోని శ్రీ సీతారామస్వామి దేవాలయంలో 3వ మహాకుంభాభిషేక మహోత్సవాన్ని ఫిబ్రవరి 8 నుంచి 12 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శ్రీ కంచి కామకోటి పీఠం వేద పాఠశాల నిర్వా హకులు చెర్రాబురి శ్రీరామ శర్మ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయి. వేడుకలకు సంబంధించిన వివరాలను సోమ వారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన అర్చకులు కెవివి రాఘవాచార్యులు, సుబ్రహ్మణ్య స్వా మి ఆలయ అర్చకులు చందు శర్మ వెల్లడించారు. ఫిబ్రవరి 8వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు గణపతి పూజ, కలశస్థాపన, అంకురార్పణ కార్యక్రమాలు, మధ్యాహ్నం 12 గంటలకు ప్రత్యేక పూజలు, అర్చనలు జరుగుతాయని, సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు హోమాలు, గ్రామబలి, మండపారాధనలు నిర్వహిస్తామని వెల్లడించారు. అదేవిధంగా ఫిబ్రవరి 8న గణపతి కళ్యాణం, 9న సుబ్ర హ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం,10న ఆంజనేయ స్వామి కళ్యా ణం, 11న సీతారామస్వామి కళ్యాణం,12న శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరుగుతాయని తెలిపారు. ఫిబ్రవరి 9 నుంచి 11 వరకు ఉదయం, సాయంత్రం యాగశాల పూజలు, హోమాలు, వేదపారాయణలు నిరంతరంగా కొనసాగు తాయన్నారు. ముఖ్య కార్యక్రమమైన మహాకుంభాభిషేకం ఫిబ్రవరి 12వ తేదీన ఉదయం 11.50 గంటల నుంచి 12.30 గంటల మధ్య శుభ ముహూర్తంలో ఉంటుందన్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు మహాప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు శాంతికల్యాణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ మహోత్స వానికి భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకావాలని ఆల య చైర్మన్ చల్లగల్ల వెంకట్రామ నరసింహం, ఆలయ సభ్య లు సునీత, నితీష్ కుమార్, బి.ఎస్.ఎస్. రెడ్డి కోరారు. 12న నిర్వహించే పూజా ఉత్సవాల ముగింపు రోజున పలు పీఠాధిప తులతోపాటు, ముఖ్యులు హాజరుకానున్నట్లు వివరించారు.

## 21, 22 తేదీల్లో తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాలు


తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న ఏ.వి.కాలేజీ ప్రిన్స్‌పాల్ డాక్టర్ రాజలింగం, తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఆనందాచారి

-గోడప్రతులను ఆవిష్కరించిన సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందాచారి

**ముషీరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణ సాహితి దశాబ్ది ఉతనసవాలు ఈనెల 21, 22 తేదీలలో దోమలగూడలోని ఏ.వి.కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఆనందా చారి తెలిపారు. సోమవారం ఏవి కళాశాలలో కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ సి.హెచ్.రాజలింగం, పత్రికా సంపాదకులు ఆర్.రమేష్‌లతో కలసి ఆయన దశాబ్ది ఉత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆనందాచారి మాట్లాడుతూ తెలంగాణ సాహితి పదేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహి స్తోందని తెలిపారు. ఇప్పటి వరకు ఐదు లిటరరీ ఫెస్ట్‌లు నిర్వహించామని, 6వ ఫెస్ట్‌ను దశాబ్ది ఉత్సవాలుగా ఏ.వి.కళాశాల తెలుగు శాఖతో కలసి సంయుక్తంగా నిర్వ హిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా డిగ్రీ, పిజీ విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అనే అంశంపై కవితలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్స్‌పాల్ రాజలింగం మాట్లా డుతూ తెలంగాణ సాహితి నిర్వహిస్తున్న లిటరరీ ఫెస్ట్‌లో మా కళాశాల భాగస్వామ్యం కావటం మంచి అవకాశంగా భావిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు సాహిత్యాన్ని చేరువ చేయటానికి ఇలాంటి ఉత్సవాలు ఉపయోగపడ తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహి తి రాష్ట్ర కోశాధికారి అనంతోజు మోహన్‌కృష్ణ, సహాయ కార్యదర్శి ఎస్‌కే.సలీమ, ఏవి కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ జి.భాస్కర్ యాదవ్, భౌతికశాస్త్ర విభా గ శాఖ అధ్యక్షులు మంజులదేవి, రసాయన శాస్త్ర విభాగ అధ్యక్షులు డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధారాణి, హరిప్రియ, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌని చెరువును కాపాడాలని హైడ్రాకు ఫిర్యాదు

**- గంటలోపే చెరువును సందర్శించిన హైడ్రా సిబ్బంది**


వట్టినాగులపల్లి గౌనిచెరువులో మట్టి పోస్తున్నారని హైడ్రా సిబ్బందికి ఫిర్యాదు చేస్తున్న స్థానికులు

**నార్సింగి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** గండిపేట మం డలం వట్టినాగులపల్లి గ్రామంలో 19.ఎకరాల విస్తీర్ణంలో గౌని చెరువు ఉంది. దీన్ని కొంచెం కొంచెం కబ్జాలు చేయ డం వలన ఇప్పుడు కేవలం 5.ఎకరాలే మిగిలింది. దీన్ని కూడా కబ్జా చేసేందుకు ఇటీవల కొందరు చెరువులో పెద్ద పెద్ద బండరాళ్లు, మట్టి నింపుతున్నారని స్థానికులు సోమ వారం హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. కొందరు స్థానికుల అండతోనే కబ్జాదారులు చెరువును చెరబట్టేం దుకు బరి తెగించారని, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, చెరువును కబ్జా కాకుండా కాపాడాలని స్థానికులు హైడ్రా అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో కోరా రు. ఫిర్యాదు అందుకున్న గంట సమయంలోనే హైడ్రా సిబ్బంది వట్టినాగులపల్లిలోని గౌనిచెరువుకు వచ్చారు. అక్కడ ఎవరు చెరువులో మట్టిపోస్తున్నారో తెలుసుకునేందుకు సీసీ కెమెరాలను పరిశీలించారు. చెరువులోకి మట్టిని తీసుకు వస్తున్న లారీల నెంబర్లు తెలుసుకొని వాటి యజమానులపై కేసులు పెడ్తామని హైడ్రా సిబ్బంది పేర్కొన్నట్లు స్థానికులు వివరించారు. హైడ్రా అధికారులు మా గౌని చెరువును కబ్జాదారుల చెర నుంచి విడిపించి అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. హైడ్రా అధికారుల స్పందన మాకు చాలా సంతోషంను కలిగిచిం దని, హైడ్రా అడుగు పెట్టడంతో ఈ చెరువు కాపాడ బడుతుందని భరోసా కలుగుతుందని స్థానికులు పేర్కొన్నారు.


సిసి రోడ్డు శంకుస్తాపన చేస్తున్న కాలేరు వెంకటేష్

సిసి రోడ్డు శంకుస్తాపన చేస్తున్న కాలేరు వెంకటేష్

## సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కాచిగూడ డివిజన్‌లోని ఆర్య సమాజ్ వీధిలో 22 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు సోమవారం నాడిక్కడ అంబర్‌పేట ఎమ్మె ల్యే కాలేరు వెంకటేష్ శంకుస్తాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కార్పొరేటర్ కన్నా రమేష్, జిహెచ్ఎంసి అధికారులు ప్రవీణ్, రామిరరెడ్డి, జలమండలి అధికారులు కృష్ణ, సూర్య, వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శీరీషాఓం ప్రకాష్‌యాదవ్, మహిళా నాయకురాళ్ళు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జగదీష్ నివాసానికి వెళ్ళి స్వయంగా పరామర్శిం చారు. ఇటీవల జగదీష్ పక్షవాతంకు గురికావడం జరిగింది. ఆయనతో ఎమ్మెల్యే అన్ని విషయాలు మాట్లాడారు. ఆయన కుటుంబానికి పార్టీ తరపునా, నాతరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## హైదర్షాకోట్ డివిజన్ సమస్యలు పరిష్కరించాలి

- కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి

**నార్సింగి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్షాకోట్ డివిజన్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం డిసి సురేందర్‌రెడ్డిని కలిసి కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి విన్నవించారు. వీధి దీపాలు, స్పీడ్‌బ్రేకర్లు, డ్రైనేజి సమస్య, రోడ్లు, వీధి దీపాలకు మరమ్మత్తులు చేయించాలని కోరామని కృష్ణారెడ్డి తెలిపారు. దేవాలయాల సమీంలో చెత్తను, పిచ్చిమొక్కలను తొలగించాలని కోరినట్లు తెలిపారు. హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిసి మంగళవారం పరిశీలించేందుకు వస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే జాగ్రత్త చర్యలు చేపట్టాలని డిసి సురేందర్‌రెడ్డిని కోరామని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దప్పు నవీన్, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## మహిళలను అక్రమ రవాణా చేస్తున్న వారిపై చట్ట రీత్య చర్యలు చేపట్టాలి

**సైఫాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** హైదరాబాద్ ఉమన్ సివిల్ రైట్స్ అనే స్వచ్ఛంద సంస్థ పేరిట మహిళలను లైంగిక, దోపిడి, మహిళలఅక్రమ రవాణా లాంటి అనైతిక కార్యక్రమాలకు పాల్పడుతున్న పాతనగరం బాబానగర్‌కు చెందిన నలోఫర్ బేగం నుంచి తమకు ప్రాణహాని ఉందని నలుగురు యువకులు ఆరోపించారు. సోమవారం ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలం గాణ పౌర హక్కుల ప్రజా సంఘం (పియుసిఎల్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.బాలకిషన్‌రావు, జయవింధ్యాల బాధితులతో కలిసి మాట్లాడుతూ ఉమెన్ సివిల్ రైట్స్ పేరిట ఒక సంఘాన్ని నడుపుతూ యువ తులకు వివిధ రకాల ఆశచూపి అరబ్ దేశాలతోపాటు ముంబాయి, పూణే తదితర నగారాలకు తరలించి వ్యభి చారం ర్యాకెట్ నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తు తం ఆ సంస్థ బండ్లగూడ తదితర ప్రాంతాలలో మహిళల సేవా పేరిట అమాయక మహిళలను మోసం చేస్తూ రహస్యంగా చట్టవిరుద్ధ కార్యకలపాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. ఈ విషయంలో పోలీసులకు సమాచారం ఉన్నప్పటికి చూసి చూడనట్లుగా వ్యవహరి స్తూ నీలోఫర్ బేగంకు వత్తాసు పలుకుతున్నారని వారు ఆరోపించారు. ఆమె రహస్యాలను తెలిసిన బాధితులను హత్య చేసేందుకు ఆమె కుమారులు అనుచరులతో కుట్ర పన్నుతున్నారని చెప్పారు. ఇప్పటికే పలుమార్లు రెక్కి చేసి బాధితులను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని, ఈ విషయంపై కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌లోనూ, పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మహిళా సేవ పేరిట పాతనగరంలో విస్తరించిన ఉమెన్ ట్రాఫికింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, నలుగురు బాధితులకు ప్రాణ హాని ఉన్నందున రక్షణ కల్పించాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM IX ADDL. CHIEF JUDICIAL MAGISTRATE AT MEDCHAL
O.S No. 814 OF 2025

BETWEEN,
1. **Mrs. Shanaz** W/o. Late Mr. Bahadur Ali Lalani,
2. **Mr. Barkat Ali Lalani** S/o. Late Mr. Bahadur Ali Lalani,
3. **Mr. Ameen Lalani** S/o. Late Mr. Bahadur Ali Lalani, ...Plaintiffs
AND
1. **The Tahsildar,** Dundigal - Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District, Telangana State.
2. **All Concerned.** ...Defendants

**NOTICE**

Please take notice that the above said case is filed by Mrs. Shanaz W/o. Late Mr. Bahadur Ali Lalani, Mr. Barkat Ali Lalani S/o. Late Mr. Bahadur Ali Lalani and Mr Ameen Lalani S/o. Late Mr. Bahadur Ali Lalani as the legal heirs of the deceased Late Late Mr. Bahadur Ali Lalani and consequently the Plaintiffs be entitled to succeed the suit schedule property of the deceased Late Late Mr. Bahadur Ali Lalani in respect of the residential flat bearing **Flat No. 101 on First Floor in Rose-A Block Door No. 3-38/RA/101 (PTI No. 1265207350), of "GARDEN HOUSING" in Survey No. 105/E, situated at Kompally Village and Municipality,** Dundigal-Gandimaisamma Mandal (erstwhile Quthbullapur Mandal), Medchal-Malkajgiri District (erstwhile Ranga Reddy District) - 500 014, Telangana State, with a super built-up area of 550.00 Square Feet (including common areas) along with the proportionate undivided share of land equivalent to **26.00 Square Yards** out of the Schedule "A" Property, having purchased from **THE GARDEN MUTUALLY AIDED CO-OP. HOUSING SOCIETY LIMITED** through registered sale deed vide Document No. 2207 of 2017, Book-I, dated 16th day of March, 2017 registered in the office of the Sub Registrar, Balanagar (1523).

The above said case is posted on **24-02-2026** in which you are arrayed as Defendant No 02.

As the Hon'ble court has directed to issue the present paper publication, therefore, any person or authority or organization having any interest, claim or objection is required to appear before the Hon'ble Court on **24-02-2026 at 10.30 A.M** either in person or through your advocate informing the same, failing which the matter will be decided on the material available on record before the Hon'ble Court.

//BY ORDER OF THE HON'BLE COURT//
**M/s. ZUBAIR FAZAL, Advocate**
Flat No. 501, 5th Floor, Mount Nasir Apartments, Besides Ravindra Bharathi, Saifabad, Hyderabad-500004, T.S.
Place: Hyderabad **Counsel for Plaintiffs**
Date: 02-02-2026

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా నా క్లయింట్, **M/s. C.S.K. రియల్టర్స్ లిమిటెడ్** దాని నమోదిత కార్యాలయం 5-9-30/1/17A, గ్రౌండ్ ఫ్లోర్, ప్యాలెస్ కాలనీ, లేక్ హిల్ రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500063 వద్ద కలిగి ఉండి దాని అధీకృత సంతకందారు: శ్రీమతి ఊర్మిళ అగర్వాల్ W/o. శ్రీ సురేష్ కుమార్ అగర్వాల్‌చే ప్రాతినిధ్యం కలిగిన వారి నుండి ఇక్కడ క్రింద పేర్కొనబడిన ఆస్తి షెడ్యూల్ కొనుగోలుకు ఉద్దేశించివున్నారు.

పైన ఉద్దేశించబడిన విక్రయ వ్యవహారానికి సంబంధించి ఎవరికైనా ఏదైనా అభ్యంతరం/క్లైమ్/ఆసక్తి/ వివాదం ఉన్నట్లయితే, అతడు/ఆమె/వారు ఈ ప్రచురణ యొక్క తేదీ నుండి 4 (నాలుగు) రోజుల లోపుగా అతని/ఆమె యొక్క/వారి అభ్యంతరాలు/క్లైమ్‌లు/వివాదాలు నిరూపించే పత్రాలతో సహా క్రింది సంతకందారున్ని సంప్రదించవచ్చును. విఫలమైతే పై షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎటువంటి మూడవ పక్షం క్లైమ్‌లు/ అభ్యంతరాలు/వివాదాలు లేనట్లుగా నా క్లయింట్ పై యజమానితో విక్రయ లావాదేవీ పూర్తి చేయుటానికి ఉపక్రమిస్తారు మరియు ఆ తర్వాత ఎటువంటి క్లైమ్‌లు/అభ్యంతరాలు/వివాదాలు పరిగణింపబడవు.

**ఆస్తి షెడ్యూల్**

తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మండలం, **చట్టన్‌పల్లి** గ్రామం వద్ద ఉన్న **ఎ.0-11 గుంటల** కొలత, సర్వే నెం.344/ఈ మరియు ఎ.1-35 గుంటల కొలత సర్వే నెం.343/ఉ, ఎ.0-34 గుంటల కొలత సర్వే నెం.342/అ కలిగి ఉన్న ఎ.3-00 గుంటల కొలత మొత్తం వ్యవసాయ భూమి మొత్తం అదంతా. ఈ క్రింది విధంగా సరిహద్దులు:-

| సరిహద్దులు | సర్వే నం.342/అ (ఎక.0-34 గుం.లు) | సర్వే నం.343/ఉ (ఎక.1-35 గుం.లు) | సర్వే నం.344/ఈ (ఎక.0-11 గుం.లు) |
|---|---|---|---|
| ఉత్తరం: | సర్వే నం.340లోని భూమి మరియు నక్షాబాట | సర్వే నం.287లోని భూమి మరియు నక్షాబాట | సర్వే నం.287లోని భూమి మరియు నక్షాబాట |
| దక్షిణం: | సర్వే నం.342లో మిగిలిన భూమి | సర్వే నం.343లో మిగిలిన భూమి | సర్వే నం.344లో మిగిలిన భూమి |
| తూర్పు: | సర్వే నం.343లోని భూమి | సర్వే నం.344లోని భూమి | సర్వే నం.344లోని మిగిలిన భూమి |
| పడమర: | సర్వే నం.342/పార్ట్‌లోని భూమి | సర్వే నం.342/పార్ట్‌లోని భూమి | సర్వే నం.343లోని భూమి |

**సం/- బద్దం వెంకట రెడ్డి,**
**Y. నాగేశ్వర్ & E. జగదీశ్వర్ రెడ్డి, న్యాయవాదులు**
#ప్లాట్ నం.110, మొదటి అంతస్తు, నవ నిర్మాణ్ నగర్, వెనుక: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్, రోడ్ నం.71, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, సెల్: 9948977226,
ఇ-మెయిల్: ejagan007@gmail.com

# సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిద్దాం

**పులి మామిడి చీకటి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేసిన బిజెపి నాయకులు**



**కందుకూరు, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :** సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షి స్తూ భావితరాలకు అందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందేలా శ్రీరాములు పేర్కొన్నారు. కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన స్వయంభు శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి స్థానిక సర్పంచ్ వెంబడి రమేష్‌లతో కలిసి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఎడ్ల బండ పోటీ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఇలాంటి పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పేలా నిలుస్తాయని ప్రపంచంలో ఏ దేశంలోనూ లేని విధంగా మన దేశం సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది అన్నారు .చారిత్రాత్మకమైన ఈ సాంప్రదాయాలను కాపాడుకోవడం మన ధర్మంగా కర్తవ్యం గా భావించా అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో దైవ కార్యక్రమాలను జరుపుకోవడం ఆనందకరమని ఇది మనిషిలో ఉన్న చెడు మార్గాన్ని నశింప చేస్తుందని సద్భావాన్ని కలిగిస్తుందని గుర్తు చేశారు .ఇలాంటి పండుగలు మనుషులలో మంచి మార్పును తీసుకువస్తుందని తెలిపారు. చీకటి వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాల వలన ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఆనందమైన జీవితాన్ని పొందాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ పాపగళ్ళ రాములు వార్డు సభ్యులు అనురాధ రవి వెంకటయ్య మల్లేష్ అంజయ్య మల్లేష్ యాదవ్ ప్రవీణ్ సాయి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



హ్యాకాట్రానిక్స్ 2.0 హ్యాకతాన్ గోడ పత్రిక ఆవిష్కరించిన కళాశాల డీన్ విజయ్‌కుమార్ తదితరులు.

## హ్యాకాట్రానిక్స్ 2.0 హ్యాకతాన్ గోడ పత్రిక ఆవిష్కరణ

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో నిర్వహించే ఇసిఇ హ్యాకాట్రానిక్స్ 2.0 హ్యాకతాన్ గోడ పత్రికను సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 20, 21 తేదిల్లో నిర్వహించే హ్యాకట్రానిక్స్ 2.0 హ్యాకతాన్ గోడ పత్రికను కళాశాల డీన్ ఎస్‌వోఈ వి. విజయ్‌కుమార్ ఆవిష్కరించగా కళాశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. రోబోటిక్స్, విఎల్ఎస్ఐ, ఏఐఐఓటి, ట్రాక్ సాట్ వంటి విభాగాల్లో పోటీలు ఉంటాయని అన్నారు. హ్యాకతాన్‌కు ఈసీఈ విభాగాధిపతి హరికృష్ణ ప్రోగ్రాం చైర్మన్‌గా వ్యవహారిస్తారని తెలిపారు. ప్రోగ్రాం కన్వీనర్లుగా ఎం. నారాయణ, ఏ. రాధికలు వ్యవహారిస్తారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్లు జి. రేణుక, ఎల్. ప్రవీణ్‌కుమార్, సంతోశ్‌లు, అసోసియేట్ డైరక్టర్‌లుగా స్వప్నకుమారి, లక్ష్మారెడ్డిలను నియమించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చుక్కాపూర్ లో ఉపాధి హామీ పనులు ప్రారంభం



ఉపాధి హామీ పనులు -సర్పంచ్ వీరేశలింగం

**తలకొండపల్లి ఫిబ్రవరి2,ప్రభాత వార్త:** గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం సోమవారం ప్రారంబించారు. గ్రామానికి చెందిన ఇటికాల పాండురెడ్డి పొలంలో కూలీలు కంప చెట్లు తొలగించే పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్యశ్రీనివాస్, ఈసి కృష్ణయ్య, వార్డు సభ్యులు కమఠం శేఖర్, రైతు పాండురెడ్డి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్నమోనీ మల్లయ్య,బాలమల్లేష్,మేటి జంగయ్య, నాగులు, కూలీలు పాల్గొన్నారు.

# పట్టాలు పొందిన వారికి ఇంటి స్థలాలు చూపండి

**కందుకూరు ఆర్డీవో ఆఫీస్ ముందు సిపిఎం ధర్నా**

**కందుకూరు, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :** కందుకూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 107 మరియు 788 లలో ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాల కోసం సర్టిఫికెట్లు పంపిణీ చేసి సంవత్సరాలు గడుస్తున్న ఇంటి స్థలాలు చూపడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుబ్బాక రామచందర్ ఆందోళన వ్యక్తం చేశారు సోమవారం కందుకూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఎం మండల శాఖ కార్యదర్శి బుట్ట బాలరాజ్ ఆధ్వర్యంలో పేదలతో కలిసి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామచందర్ మాట్లాడుతూ పేదలంటే పాలకులకు చిన్నచూపు ఉన్నదన్నారు. రికార్డితే డొక్కాడని పేదలకు ప్రభుత్వం 18 సంవత్సరాల క్రితం నివేషణ స్థలాలకు పట్టా సర్టిఫికెట్లు అందించిందని ఇప్పటివరకు ఇంటి స్థలాలను చూపలేదని పేర్కొన్నారు. దీని కోసం పలుమార్లు ఆందోళన కార్యక్రమాలను చేపట్టి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి పాలకుల దృష్టికి తీసుకుపోయిన కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .గతంలో పాలకుల అధికారుల నిరక్ష ్య వైఖరిని నిరసిస్తూ పేదలందరూ ప్రభుత్వం గుర్తించిన ప్రభుత్వ స్థలంలో



ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

గుడిసెలు వేసుకోగా అధికారులు దిగివచ్చి ప్లాటింగ్ నెంబర్లు వేసి పంపిణీ చేయడం జరుగుతుందని కొంత సమయం కావాలని తెలుపగా పేదలు ఆ స్థలం నుండి ఖాళీ చేశారని అయినా నెలలు గడుస్తున్న పాలకులు స్పందించడం లేదని తెలిపారు .ఈ విషయమై న్యాయం జరిగే వరకూ ఆందోళన కొనసాగిస్తామని సోమవారం కందుకూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టడం జరిగిందని దానికి ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి స్పందిస్తూ పేదల వద్దకు వచ్చి మీకు న్యాయం జరిగేలా చూస్తానని మున్సిపల్ ఎన్నికలు ఉన్నందున జిల్లా కలెక్టర్ గారిని కలుసుకోవడం ఇబ్బందిగా ఉందని ఇటీవల జన్నయగూడ గ్రామ పరిధిలో ఇలాంటి సమస్యను పరిష్కరించడం జరిగిందని ఈ సమస్యను కూడా పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆందోళన చేస్తున్న పేదలకు హామీ ఇవ్వడం జరిగింది.

ఈ విషయమై నాయకులు స్పందిస్తూ ఆర్డిఓ హామీ మేరకు ఆందోళన విరమిస్తున్నామని మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే స్థానిక నాయకులతో కూడిన బృందాన్ని జిల్లా కలెక్టర్‌తో మాట్లాడించేలా చూస్తానని ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ సిపిఎం నాయకులు సింగం అంజయ్య లబ్ధిదారులు యాదమ్మ జంగమ్మ సుశీలబాయి రామలక్ష్మి ్మ మహేందర్ రెడ్డి అన్వర్ భాష పెద్ద నరసమ్మ రాములమ్మ రజిత లక్ష ్మమ్మ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే మా లక్ష్యం

**సర్పంచ్ దేవిబాయి దేవ్‌జ్యా నాయక్**



నూతనంగా నిర్మాస్తున్న గ్రామ పంచాయతీ నిర్మాణ పనులను పరిశీలించారు సర్పంచ్

**కుల్కచర్ల,పిబ్రవరి 2, ప్రభాతవార్త:** గ్రామానికి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని సర్పంచ్ దేవిబాయి దేవ్‌జ్యా నాయక్, ఉప సర్పంచ్ సరోజ నంద్య నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చెరువుముందలి తాండ (కె) గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మాస్తున్న గ్రామ పంచాయతీ నిర్మాణ పనులను, నర్సరి పశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతం కృషి చేస్తాన్నారు.పెడింగ్‌లో ఉన్న పనులను దశల వారిగా అన్ని పూర్తి చేస్తామని పేర్కోన్నారు.గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులు వీరే..

**ఆమనగల్లు, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త:** ఫిబ్రవరి 11న జరగనున్న ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికల అభ్యర్థులను అధికార కాంగ్రెస్ పార్టీ సోమవారం మధ్యాహ్నం ప్రకటించింది. కల్వకుర్తి శాసనసభ్యుడు, నియోజకవర్గ పార్టీ బాధ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అభ్యర్థుల పేర్లను ప్రకటించి పార్టీ బి.ఫారాలను పార్టీ సీనియర్ నాయకులు ఎన్నికల ఇంఛార్జీ ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా, పార్టీ సీనియర్ నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థులకు అందజేశారు.మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులకు గాను 15 మంది అభ్యర్థులను ప్రకటించి వారికి బి ఫారాలను అందజేశారు. 1వ వార్డు నేనావత్ రాగ్యానాయక్, 2వ వార్డు కాలే రాజేశ్వరి మహేశ్, 3వ వార్డు నేనావత్ విజయచందునాయక్, 4వవార్డు దుడ్డు కృష్ణయాదవ్, 5వ వార్డు ఒగ్గు మహేష్, 6వ వార్డు వద్యావత్ మల్లేష్ నాయక్, 7వవార్డు వి. కృష్ణ నాయక్, 8వ వార్డు వస్పుల మానయ్య, 9వ వార్డు గుర్రం కేశవులు, 10వవార్డు కోవూరు అనిత శ్రీనివాస్‌రెడ్డి, 11వవార్డు నల్లపోతుల అంజలిగణేశ్, 12వ వార్డు అప్పం శ్రీనివాస్, 13వ వి. శారదలక్ష్మణ్‌నాయక్, 14వవార్డు కాలే మల్లయ్య, 15వ వార్డు అవ్వారి రేవతి శివలింగం ఫారాలను అందుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, బిచ్యానాయక్, డోకూరు ప్రభాకర్‌రెడ్డి, మానయ్య,యాదగిరిరెడ్డి,వస్పుల శ్రీశైలం ,రఘుపతి, అలీమ్, శ్రీనివాస్‌రెడ్డి, ఖాదర్, మహేశ్, తులసీరామ్, చందోజి, రవి, రమేశ్‌యాదవ్, సురేష్, శ్రీనునాయక్, శ్రీశైలం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ఎమ్మెల్యే కసిరెడ్డి చేతుల మీదుగా బి.పారాలు అందుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు



సోషల్ టాలెంట్ టెస్టులో సత్తా చాటిన విద్యార్థినికిబహుమతి ప్రధానం చేస్తున్న ఉపాధ్యాయులు

## సోషల్ టాలెంట్ టెస్టులో సత్తా చూపిన ఐశ్వర్య

**కుల్కచర్ల,పిబ్రవరి 2 ప్రభాతవార్త:** సోషల్ టాలెంట్ టెస్టులో సత్తా చాటడం మండలానికే గర్వకారణమని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు డి. వెంకటేష్ అన్నారు. వికారాబాద్ డైట్ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి సాంఘికశాస్త్ర ప్రతిభా పరిక్షలో కుల్కచర్ల మండలం సాల్వీడ్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం. ఐశ్వర్య 77 మార్కులతో సత్తాచాటి రెండవ స్థానం సాధించినట్లు తెలిపారు.వారం రోజుల ముందు మండల స్థాయిలో జరిగిన ప్రతిభా పరీక్షలో ప్రథమస్థానం సాధించిన ఐశ్వర్య జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువు,విజ్ఞానంలో ఏమాత్రం తక్కువ కాదని అన్నారు.అనంతరం విద్యార్థినికి దోమ మండల ఎంఈఓ వెంకట్,సోషల్‌ఫోరమ్ అధ్యక్షులు చంద్రమోహన్, ప్రధానకార్యదర్శి యాదగిరి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాధానోపాధ్యాయులు రాంచందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఏఎన్ఎం మృతి

**కుల్కచర్ల,పిబ్రవరి 2 ప్రభాతవార్త:** సినియర్ ఏఎన్ఎం మృతి భాధాకరమని డాక్టర్ జానకిరామ్ చౌహన్,సుజాత అన్నారు.సోమవారం మండల కేంద్రానికి చెందిన సినియర్ ఏఎన్ఎం రత్నాలత అనారోగ్యంతో మృతి చెందింది.రత్నాలత పార్థివ దేహనికి నివాళులు అర్పించారి వారి కుటుంబ సభ్యులను పరమర్శించారు. అమే చేసిన సేవలను గుర్తు చేశారు.

## మూగజీవాలను కాపాడండి

**తొమ్మిది రేకుల సర్పంచ్ బిసా కవితా కరుణాకర్ రెడ్డి**

**కేశంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకొని మూగజీవాలను కాపాడాలని తొమ్మిది రేకుల సర్పంచ్ బిసా కవితా కరుణాకర్ రెడ్డి అన్నారు.సోమవారం తొమ్మిది రేకుల గ్రామములో పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరం నిర్వహించడం జరిగిందని ఆమె అన్నారు శిబిరంలో పాడి పశువులకు కృత్రిమ గర్భాధారణ చేయడం, పశువులకు గర్భకోశ వ్యాధులకు, చికిత్స లేగదూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరుగుతుందని ఆమె అన్నారు. అనంతరం పశువైద్యాధికారిని డాక్టర్. సబిత మాట్లాడుతూ పశు వైద్య శిబిరాన్ని గ్రామ రైతులు అందరూ సద్వినియోగించుకుని మూగజీవాలను కాపాడుకోవాలని ఆమె రైతులకు తెలిపారు.ఉప సర్పంచ్ రవి, పశు వైద్య సిబ్బంది రాజీవ్ పైలెట్, జె వి ఓ, సామయ్యా, రాజు ఎల్ ఎస్ ఏ లు , గోపాల మిత్ర సూపర్ వైజర్ వెంకటేష్, గోపాల మిత్రులు లక్ష ్మణ్,సంతోష్, రాజు,సాబేర్, గ్రామ వార్డు మెంబర్ లు, గ్రామ పెద్దలు, పాడి రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పశువులకు చికిత్స అందిస్తున్న వైద్యులు,

# లక్ష్మీదేవునిపల్లి గుడికి ప్రముఖుల విరాళాలు



విరాళం అందజేస్తున్న దృశ్యం

**రూ. 11వేలు విరాళం అందించిన అడ్వకేట్ జగన్మోహన్ రెడ్డి ..**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ధార్మిక సేవాభావంతో ముందుకు వస్తూ అడ్వకేట్ జగన్మోహన్ రెడ్డి గారు లక్ష్మీ ్మదేవుని పల్లి గుడి అభివృద్ధికి (పదకొండు వేల రూపాయలు) విరాళంగా అందజేశారు.లక్ష్మీ ్మదేవుని పల్లి గుడి అభివృద్ధి, భక్తుల సౌకర్యాల పెంపు లక్ష ్యంగా ఈ విరాళం ఎంతో ఉపయోగపడుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాటా ్లడుతూబ వృత్తి పరమైన సేవలతో పాటు, ధార్మిక కార్యక్రమాలకు సహకరిస్తున్న అడ్వకేట్ జగన్మోహన్ రెడ్డి సేవాభావం ప్రశంసనీయం” అని అన్నారు.ఇలాంటి సేవా మనసుతో మరింతమంది ముందుకు రావాలని, జగన్మోహన్ రెడ్డి సహకారం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయ పడ్డారు.చివరగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అడ్వకేట్ జగన్మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**రూ. 51వేలు విరాళం అందించిన బూర్గుల కుమార్ గౌడ్**



విరాళం అందజేస్తున్న బూర్గుల కుమార్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ధార్మిక సేవాభావంతో ముందుకు వస్తూ బూర్గుల కుమార్ గౌడ్ లక్ష్మీ ్మదేవుని పల్లి గుడి అభివృద్ధికి ..51,000 (యాభై ఒక వేల రూపాయలు) విరాళంగా అందజేశారు.లక్ష్మీ ్మదేవుని పల్లి గుడి అభివృద్ధి, భక్తుల సౌకర్యాల పెంపు లక్ష ్యంగా ఈ విరాళం ఎంతో ఉపయోగపడుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతతో, ధార్మిక కార్యక్రమాలకు సహకరిస్తున్న బూర్గుల కుమార్ గౌడ్ గారి సేవాభావం అందరికీ ఆదర్శం” అని ప్రశంసించారు.ఇలాంటి సేవా మనసుతో మరింతమంది ముందుకు రావాలని, కుమార్ గౌడ్ గారి సహకారం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. చివరగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు బూర్గుల కుమార్ గౌడ్ గారికి

## రైతుబంధు వెంటనే విడుదల చేయాలి

**భారతీయ కిసాన్ సంఘం షాబాద్ మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి**

**షాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** రైతుబంధు వెంటనే విడుదల చేసి రైతులకు సాగు పెట్టుబడులకు ఇబ్బందులు లేకుండా చూడాలని భారతీయ కిసాన్ సంఘం మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భారతీయ కిసాన్ సంఘ



షాబాద్ లో భారతీయ కిసాన్ సంగ్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న యాదవ రెడ్డి

ఆధ్వర్యంలో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంట సాగు పెట్టుబడుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధును వెంటనే రైతులకు అందేలా చూడాలని అన్నారు. పంట సాగుకు పెట్టుబడులు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆన్లైన్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు చంద్రయ్య గౌడ్, నరసింహారెడ్డి, పోలవరం వెంకటరెడ్డి, కృష్ణ, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యత

**విద్యార్థుల కనుగుణంగా మౌలిక వస్తువుల కల్పనకు కృషి**

**పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేష్ గౌడ్, పాఠశాల మౌలిక వసతుల దాత శ్రీధర్ రెడ్డి**

**షాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** పాఠశాల విద్యాభిమాని, మౌలికవస్తుల ఏర్పాటుకు ముందుండి నడిపిస్తున్న గొప్ప వ్యక్తి శ్రీధర్ రెడ్డి అని ఎలుగొండగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేష్ గౌడ్ అన్నారు. షాబాద్ మండల పరిధిలోని ఎలుగొండ గూడ ప్రభుత్వ పాఠశాలను ప్రధానోపాధ్యాయులు మల్లేష్ గౌడ్ తో కలిసి పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన సోమవారం శ్రీధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా పూర్తిస్థాయి ఫర్నిచర్, మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రవీందర్ రెడ్డి, గ్రామ పెద్దలు మామిడిపల్లి శ్రీనివాస్, యాదయ్య, మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజలో పాల్గొన్న సర్పంచ్ కృష్ణవేణిరాజు, ఎంపిడిఓ సోమలింగం ,ఇతర నాయకులు

**చౌడపూర్ ,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** మండల పరిధి లోని కన్మన్ కల్వ గ్రామంలో ఉపాది హామి నిధులతో మంజూరైన మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు.. సోమవారం పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ఆదేశాలతో ,కన్మన్ కల్వ గ్రామ సర్పంచ్ కృష్ణవేణిరాజు, ఎంపిడిఓ సోమలింగం పలువురు నాయకులతో కలిసి భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. శివ గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్వటి అశోక్ కుమార్, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు

**జిల్లెడు చౌదరిగూడలో...**

**జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 2,(ప్రభాతవార్త):** జిల్లేడు చౌదరి గూడెం మండల పరిధిలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో ఎస్ ఎస్ సి జి మహిళా సమైక్య భవనానికి సోమవారం సర్పంచ్ సోనీ శేఖర్, ఉపసర్పంచ్ గుడిసె బాలరాజులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోనీ శేఖర్ మాట్లాడుతూ మహిళల సౌకర్యార్థం ప్రభుత్వ ఆదేశానుసారం భవన నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు. నిర్నిత గడువులోగా భవనాన్ని పూర్తిచేసి అందు బాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం హరిలాల్, ఏఈ వంశీకృష్ణ, మహిళా సమైక్య పెద్ద ఎల్కిచర్ల అధ్యక్షులు విజయ లక్ష్మి ్మ, మంజుల, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్‌లు

## జిల్లా పశువైద్యాధికారిని కలిసిన పశువైద్య సంఘం నాయకులు

**షాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టడంతో జిల్లా పశు వైద్య అధికారుల సంఘం నాయకులు సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. కలిసిన వారిలో పశు వైద్య సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ శాంతిబాబు, పశువైద్యులు శేఖర్, స్ఫూర్తి, ఆహోయ్, వంశీ, ఉమాకాంత్, షహీన్ షేక్, శ్రీకాంత్, అలాగే డీజిఓ సంఘం అధ్యక్షులు డాక్టర్ రామారావు తదితరులు ఉన్నారు.



జిల్లా పశు వైద్య అధికారి శ్రీనివాసరావును కలిసిన సంఘం నాయకులు

# ప్రతిభ ఉంటే ప్రపంచాన్నే జయించవచ్చు



నందిగామలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఇన్స్పెక్టర్ ప్రసాద్ ,

**నందిగామ ,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** క్రీడల్లో మంచి ప్రతిభ పాటవాలు ఉంటే ప్రపంచాన్నే జయించవచ్చునని నందిగామ ఇన్స్పెక్టర్ ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం నందిగామ మండలం కేంద్రంలో సర్పంచ్ కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ పిఎల్ 12 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యాన్ని, సోదరభావాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ప్రతిభను వెలికి తీయడంలో క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. క్రీడల్లో గెలుపుఓటములు సహజమని, ఓడినవారు బాధపడకుండా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఈ వేడుకల్లో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, కుమార్ గౌడ్, వార్డు సభ్యులు కిట్టు, చించేటి శివ, అగ్గి సూరి, శివగళ్ళ.సురేష్ ,బొమ్మ గళ్ళ నర్సింలు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు, దార లింగం, బి కృష్ణ రెడ్డి, బి ,జంగయ్య గౌడ్, కుందారం వెంకట్ రెడ్డి, వడ్ల రమేష్, సి కృష్ణ గౌడ్ , బి కృష్ణ యాదవ్, అర్ రంజిత్ రెడ్డి, జె.నవీన్ గౌడ్ ,శివగళ్ళ సుమన్, నరేందర్ రెడ్డి, తడకల జంగయ్య, మారుతి, టోర్నమెంట్, ఆర్గనైజర్ ప్రవీణ్ రెడ్డి ,కరుణాకర్ రెడ్డి,మనోజ్ రెడ్డి, కేశమోని రామచందర్,దార శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో క్రమశిక్షణ, శారీరక, మానసిక స్థితి మెరుగవుతుంది

**షాద్‌నగర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** క్రీడలతో మానసిక శారీరక, ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతుందని,క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడుతూ మండల్ లెవెల్ నుండి రాష్ట్ర మరియు దేశ స్థాయి వరకు రాణించాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.కేశంపేట మండలంలో మండల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ సీసన్ 1 ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల్ లెవెల్ క్రీడాకారులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డిపల్లి సర్పంచ్ పల్లె ఆనంద్,మాజీ సర్పంచ్ సీని యర్ బిఆర్ఎస్ నాయకులు శేఖర్ పంతులు, తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,లింగం దాన సర్పంచ్ నాగిళ్ల వెంకటేష్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, తూర్పు గడ్డ తండా సర్పంచ్ తుకారాం, లేమామామిడి సర్పంచ్ సులోచన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జంగయ్య, ఆంజనేయులు,మాజీ ఎంపిటిసిలు రాంచందర్, యాదయ్య, ఉపసర్పంచ్ సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, సుదర్శన్, తాంద్ర నరేందర్ రెడ్డి, మన్మథ రెడ్డి, సాజీద్, నాగరాజ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

## ఆటల పోటీలలో గెలుపు,ఓటమిలు సహజం

ఎంపిడిఒ పాండు,ఎంఇఓ సాయిరెడ్డి

**పూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఆటల పోటీలలో గెలుపు,ఓటమిలు సహజం.ఓడినవారు నిరాశకు గురికాకూడదని,నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలని ఎంపిడిఓ పాండు,ఎంఇఓ సాయిరెడ్డి పేర్కొన్నారు.గత 2రోజులుగా పూడూరు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సిఎంకప్‌లో విజయం సాధించిన జట్లకు బహుమతులను సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన పోటీలలో భాగంగా వాలీబాల్‌లో మన్నెగూడ బాలురజట్టు ప్రథమస్థానం పొందగా, సోమన్‌గుర్తి ద్వితీయస్థానం పొందింది.బాలికల్లో పూడూరు ప్రథమ,మన్నెగూడ ద్వితీయ స్థానాల్లో నిలిచాయి.కబడీఆట బాలురులో కంకల్ ప్రథమ,పెద్ద ఉమ్మెంతాల్ ద్వితీయ, బాలికల్లో మన్నెగూడ ప్రథమ,పెద్దఉమ్మెంతాల్ ద్వితీయ స్థానాలు పొందాయి.ఖోఖోఆట బాలురలో పెద్దఉమ్మెంతాల్ ప్రథమ,పూడూరు ద్వితీయ,బాలికల్లో పెద్దఉమ్మెంతాల్ ప్రథమ, పూడూరు ద్వితీయ స్థానాలను కైవసం చేసుకోగా,అధికారులు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటల్లో రాణించాలనిఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాలనుండే యువత మట్టిలో మాణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు.ఆటల్లో చురుకుగా పాల్గొనేవారికి శారీరక దారుఢ్యంతోపాటు మానసికోల్లాంగా ఉండే అవకాశం ఉందని వివరించారు.మండలం నుండి పరిగి నియోజకవర్గస్థాయిలో ఆడేందుకు 12మందితో కూడిన జట్టును ఎంపికి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నర్సింలు,శివయ్య, తిరుమలేష్,వెంకటేష్,కిష్టయ్య,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





పూడూరు జరిగిన సిఎం కప్‌లో విజయంసాధించిన జట్టుకు బహుమతులు అందజేస్తున్న ఎంపిడిఓ పాండు,ఎంఇఓ సాయిరెడ్డి తదితరులు



సిఎంకప్‌లో కబడీ ఆడుతున్న బాలికలు



## రోడ్డు పనులు ప్రారంభం

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలం ధర్మ్యతాండ గ్రామపంచాయితీలోని గాంగ్య తాండా నుండి దాస్య తాండా వరకు సోమవారం మట్టి రోడ్డు పనులను సర్పంచ్ చందునాయక్ ప్రారంభించారు. గాంగ్యతాండా బీటీ రోడ్డు నుండి ధాష్యతాండా వరకు మట్టి రోడ్డు దాదాపు 1,5కిలోమీటర్‌లు ఉంటుదని ఆయన తెలిపారు. ఎన్నోయేళ్ల కల ప్రస్తుతం మొదలైనందుకు చాలా సంతోషంగా ఉందని తాండ వాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, మాంగ్యా నాయక్, బాలు, శ్రీకాంత్, సంతోష్, చందర్, ప్రకాష్, దినేశ్, లోక్య తదితరులు పాల్గొన్నారు.

## యురియా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రైతులు యురియా కావాలంటే తప్పనిసరిగా ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకోవాలని మండలవ్యవసాయ అధికారి రాజేందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. రైతులు ఇకపై ఎరువుల దుకాణాల వద్ద క్యూల్లో నిలబడాల్సిన అవసరం లేకుండా తమ ఇంటి వద్ద నుంచే స్మార్ట్ ఫోన్ ద్వారా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్లో యూరియాను బుక్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. మండలంలోని అన్ని అధీకృత రిటైలర్లు వద్ద ఉన్న యూరియా స్టాక్ ను రైతులు యాప్ ద్వారా పరిశీలించవచ్చని తెలిపారు. యూరియా సరఫరాను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వ హించడమే ఈ విధానం ప్రధాన లక్ష్యమని వివరించారు. రైతులు ముందుగా గూగుల్ ప్లేస్టోర్లో ఫర్టిలైజర్ బుకింగ్‌యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని రైతులు తమ మొబైల్ నంబర్ ఉపయోగించి యూరియా బుకింగ్ యాపులో సులభంగా లాగిన్ కావచ్చు అని,అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాకు ఎవరైనా తనిఖీ చేసు కోవచ్చని తెలిపారు. యూరియా బుకింగ్‌కు పట్టా భూ యజమానులు, పట్టాదారులు, నాన్‌పట్టా/ ఎన్డీఎస్ రైతులు, కౌలుదారులు మాత్రమే అర్హులని, గుర్తింపు నిర్ధారణ కోసం పీపీబీ (పట్టా పాస్బుక్)తో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ పంపబడుతుందన్నారు. రిటైలర్లు నివేదించిన రియల్టైమ్ స్టాక్ ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకుని, బుకింగ్ పూర్తయిన అనంతరం రైతుకు ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడీ జనరేట్ అవుతుందన్నారు. సాగు ట్యాబ్లో నమోదు చేసిన భూమి విస్తీర్ణం ఆధారం గానే యూరియా బ్యాగుల సంఖ్య నిర్ణయించబడుతుందని తెలిపారు. పంపిణీని సమర్థవంతంగా నిర్వహించేందుకు బుకింగ్ నిర్దిష్ట విరామాల్లో బహుళ విడతలుగా విభజించబడినట్లు వివరించారు. మండలంలోని ఏదైనా అధీకృత రిటైలర్, బుక్ చేసుకున్న యూరియాను రైతులు కొనుగోలు చేసుకోవచ్చన్నారు.

# టెన్త్, ఇంటర్ విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం



తూంకుంటలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షన్‌హాల్‌లో టెన్త్,ఇంటర్ విద్యార్థులకు పరీక్షల కోసం ట్రెస్మా వారి ఆధ్వర్యంలో మోటివేషన్ చేస్తున్న జటాధర ఎడ్యుకేషన్ ప్రతినిధుల దృశ్యం

..ట్రెస్మా ఆధ్వర్యంలో జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీ వారి చేత విద్యార్థులకు చైతన్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** పదవతరగతి, ఇంటర్ పరీక్షల కోసం ముందస్తుగా విద్యార్థులను సిద్ధం చేయటానికి మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంటలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షన్ హాల్‌లో శామీర్‌పేట మండలం, మూడుచింతలపల్లి మండలంలోని టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ట్రెస్మా ఆధ్వర్యంలో శ్రీఅకాడమీ ఆఫ్ కామర్స్ అండ్ సైన్స్, జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ కలిసి పరీక్షలకు సిద్ధం చేయటానికి మోటివేషన్‌ను చేశారు. దీనికి వక్తగా ప్రముఖ సైకలాజిస్ట్ సుధీర్‌సంద్ర విచ్చేసి తక్కువ సమయంలో పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావచ్చని సూచించారు. విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న వివిధ రకాల దుర్వ్యసనాలకు దూరంగ ఉంటూ తల్లిదండ్రుల మాటలని వింటూ గురువుల ఆశీర్వాదాలు తీసుకుంటూ బార్డర్లలో కష్టపడి మనల్ని రక్షించే సైనికులను, ఆహారాన్ని పండించి మన జీవనానికి ఆధారమైన రైతులను ఆదర్శంగ తీసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో జాగ్రత్తగ వ్యవరిస్తూ మంచి లక్ష్యాలను చేరుకోవాలని పరీక్షలలో మంచి ఉత్తీర్ణతను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల విద్యా అధికారి కమలాకర్, ట్రెస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు గోనె హనుమంతరెడ్డి, శ్రీఅకాడమీ కామర్స్ అండ్ సైన్స్ డైరెక్టర్స్ శ్రీనివాస్‌రావు, శ్రీకాంత్, జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ డైరెక్టర్ అరుణ్, శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు శ్రీకాంత్‌రెడ్డి, జంగారెడ్డి, శివశంకర్, ఫణిధర్, ముత్తయ్య, శ్రవణ్, అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం గోడౌన్‌కి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**దోమ,పిబ్రవరి 2 ,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన ఆహార ధాన్యాల నిల్వ భవనానికి సోమవారం నాడు పరిగి ఎమ్మెల్యే టి.రామోహన్ రెడ్డి స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం మండలంలోని పలు గ్రామలకుచెందిన 47 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 చొప్పున మొత్తం రూ.47,05,452 విలువైన చెక్కులను ఎమ్మెల్యే టిఆర్ఆర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ.రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ లక్ష్యం రైతులకు అన్ని విధాలుగా మేలు చేకుర్చడమేనని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వంసంక్షేమ పథకాలు పేద ప్రజలకు నేరుగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని,ముఖ్యంగా మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దోమ సర్పంచ్ మాలి శివకుమార్‌రెడ్డి,ఉపసర్పంచ్ గొల్ల కవిత,పిఎసిఎస్ మాజీ చైర్మన్ యాదవరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాలి రాంచంద్రారెడ్డి,జకటి వెంకటయ్య, వసంత్‌రావు,అధికారులు,ప్రజాప్రతినిధులు,వార్డు సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సర్పంచ్ చెదురు వల్లి భాస్కర్ గౌడ్

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

సర్పంచ్ చెదురు వల్లి భాస్కర్ గౌడ్

**కేశంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** విద్యార్థులకు పోషకాహారంతో కూడిన, నాణ్యమైన భోజనం ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అందేలా చూడాలని నిర్దవెల్లి గ్రామ సర్పంచ్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ అన్నారు.సోమవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన పథక అమలును సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంటగదిని పరిశీలించిన సర్పంచ్, భోజన నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అక్కడే మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. భోజనం రుచి, శుభ్రత, పోషక విలువలపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించారు.వంట కోసం తప్పనిసరిగా తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులనే వినియోగించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. వంట చేసే ప్రదేశం, పాత్రలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ విద్యార్థులకు భోజనం అందేలా పాఠశాల యాజమాన్యం కూడా బాధ్యతతో వ్యవహరించాలని భాస్కర్ గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఖాజాపాషా, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బోడ మల్లేష్, ముత్యాలు, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, పీఈటీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న సర్పంచ్ చెదురు వల్లి భాస్కర్ గౌడ్

## మంచినీటి పైపులైన్‌కు మరమ్మత్తు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ డివిజన్ బాలాజీనగర్ కరీంగూడ రోడ్డులో పగిలిపోయిన మంచినీటి పైపులైన్‌కు సోమవారం అధికారులు మరమ్మత్తు పనులు చేయించారు. రోడ్డు పక్కన మిషన్ భగీరథ నీటి పైపులైన్ పగిలి నీరంతా వృధాగా పోతుండటంతో నీటికొరత ఏర్పడగా స్థానికులు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ దృష్టికి తెచ్చారు. ఈమేరకు ఆమె మిషన్ భగీరథ పథకం అధికారులకు తెలియ జేయడంతో వాటర్ సిబ్బంది చేరుకొని మరమ్మత్తు పనులు చేపట్టారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ మరమ్మత్తు పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పైపులైన్ల నిర్వహణ సక్రమంగా చూస్తూ వచ్చే వేసవిలో ప్రజలకు నీటి సమస్య రాకుండా సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. నీటి నిర్వహణ



# దేశవ్యాప్తసమ్మెపై ఎంఇఓకు సిఐటియు నోటీసు



ఎంఇఓ శ్రీధర్‌కు సమ్మెనోటీసు అందజేస్తున్న యాదయ్య, సబిత తదితరులు

-కార్మికుల సమస్యలు తీర్చాలని వినతి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఈనెల 12న కార్మిక యూనియన్లు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు సహకరించాలని తెలంగాణ మధ్యాహ్నభోజన కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఘట్‌కేసర్ ఎంఇఓ శ్రీధర్‌ను కలిసి సమ్మెనోటీసు అందజేశారు. 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్స్‌ను అమలులోకి తెస్తూ గత నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025ను ఉపసంహరించుకోవాలని పేదలకు పరికి ఆహార పథకాన్ని కొనసాగించాలనే డిమాండ్లపై ఈనెల 12న దేశవ్యాప్తను నిర్వహించనున్నట్లు సీఐటియు మండల కార్యదర్శి చింతల యాదయ్య, సీపీఎం మండల కార్యదర్శి నార్కట్‌పల్లి సభితలు ఎంఇఓకు సమ్మెనోటీస్ అందజేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్కీం వర్కర్లపై చిరచూపు చూస్తుందని వారి డిమాండ్లను ఇప్పటి వరకు అమలు చేయలేదని, మధ్యాహ్నభోజన పథకాన్ని స్వచ్ఛంధ సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని గుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలని అవసరమైన గ్యాస్ అన్ని పాఠశాలలకు ఉచితంగా సరఫరా చేయాలని, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని, అక్రమ తొలగింపులను అరికట్టాలని, వంట పాత్రలు తదితర వసతులు కల్పించి కాటన్ పట్టాలను యూనిఫాంగా ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలని ప్రమాద భీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారు ఎంఇఓకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మధ్యాహ్నభోజన కార్మికుల కార్యదర్శి కవిత, యుగంధర్ జ్యోతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీమల్లిఖార్జునస్వామి జాతరలు

ఉద్దెమర్రి, లాల్‌గడిమలక్‌పేట్, జగ్గంగూడ గ్రామాల్లో


..దర్శించుకున్న డిసిసి,టిపిసిసి కాంగ్రెస్ నేతలు
..మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి,బిఆర్ఎస్ నాయకులు
..వేరువేరుగా పాల్గొన్న కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల వైనం

శామీర్‌పేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఉద్దెమర్రి, లాల్‌గడిమలక్‌పేట్ గ్రామాల్లోని శ్రీమల్లిఖార్జునస్వామి జాతరలు ఘనంగా జరిగాయి. సోమవారం మూడుచింతలపల్లి మున్సిపాల్టీ పరిధిలోని ఉద్దెమర్రి గ్రామంలో శ్రీమల్లన్న జాతరను,అదే విధంగ అలియాబాద్ మున్సిపాల్టీలోని లాల్‌గడిమలక్‌పేట్‌లోని శ్రీమల్లన్న జాతరను పురస్కరించుకున శ్రీమల్లిఖార్జునస్వామిని మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్, పీసరి మహిపాల్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు స్వామి, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ, పలువురు కాంగ్రెస్ నాయకులు జి.మహేందర్‌రెడ్డి, ఎన్.విష్ణుగౌడ్, బి.కిషోర్‌యాదవ్,వై.శంకర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, భూపాల్ పలువురు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటీ వారు స్వాగతం పలికి సన్మానించారు. ఈ జాతరలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, యాదవ సంఘం వారు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

..శ్రీమల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి

ఉద్దెమర్రి, లాల్‌గడిమలక్‌పేట్, జగ్గంగూడ గ్రామాల్లో జరిగిన శ్రీమల్లిఖార్జునస్వామి జాతరను పురస్కరించుకుని ఆయా గ్రామాలను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి సందర్శించి ఆలయాల్లో శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. సోమవారం మూడుచింతలపల్లిలోని ఉద్దెమర్రిలోని శ్రీమల్లిఖార్జునస్వామిని, జగ్గంగూడలో శ్రీమల్లన్నను, అలియాబాద్ మున్సిపాల్టీలోని లాల్‌గడిమలక్‌పేటలో ఉన్న శ్రీమల్లన్న ఆలయాలను ఎమ్మెల్యే మల్లారెడ్డి సందర్శించి దర్శించుకుని పూజలు చేశారు. ఆయా ఆలయ కమిటీల వారు ఎమ్మెల్యే మల్లారెడ్డిని సన్మానించారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భద్రారెడ్డి, గజ్జెల నాగేష్, ఆర్.మధుకర్‌రెడ్డి,సి.శ్రీనివాస్‌రెడ్డి,జి.హరిమోహన్‌రెడ్డి, వి.మురళిగౌడ్, సిహెచ్ విష్ణువర్ధర్‌రెడ్డి, జి.మల్లేశ్‌గౌడ్, టి.అనిల్‌రెడ్డి, వై.రవీందర్‌రెడ్డి, నర్సింలుగౌడ్, సంజీవ, బలవంతరెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు,యాదవసంఘం వారు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్దెమర్రిలోని శ్రీమల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి,నక్క ప్రభాకర్‌గౌడ్, పి.మహిపాల్‌రెడ్డి,పలువురు నాయకుల,భక్తుల దృశ్యం



.జగ్గంగూడలో శ్రీమల్లిఖార్జునస్వామిని దర్శించుకుని డోల్ కొడుతున్న మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి,పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు,భక్తుల దృశ్యం